అభివృద్ధి పనులు త్వరలో పూర్తి

మున్సిపల్ చైర్‌పర్సన్ మాధవి

మాట్లాడుతున్న మున్సిపల్ చైర్ పర్సన్ మాధవి

వేములవాడ, నవంబర్ 30 : టీయూఎఫ్ఐసీ నిధులు రూ. 20 కోట్లతో చేపట్టిన అభి వృద్ధి పనులు త్వరలో పూర్తి కానున్నాయని మున్సిపల్ చైర్‌పర్సన్ రామతీర్థపు మాధవి తెపారు. శనివారం మున్సిపల్ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఎజెండా అంశాలను చదివి వినిపించిన అనంతరం 3వ వార్డు కౌన్సిలర్ నిమ్మ శెట్టి విజయ్ మాట్లా డుతూ విలీన గ్రామాల్లో పాత నిర్మాణాల అనుమతులకు పట్టణంలో మాదిరిగా పన్ను విధిస్తున్నారని దీంతో ప్రజలపై భారం పడుతోందన్నారు. 1994 సంవత్సరం నుంచి డాక్యుమెంట్ ఉన్నవారికి మాత్రమే అనుమతుల విషయంలో పన్ను విధిస్తున్నామని పట్టణ ప్రణాళిక విభాగం అధికారి అన్సార్ సమాధానం ఇచ్చారు. 27వ వార్డు కౌన్సిలర్ గోలి మహేశ్ మాట్లాడుతూ మూడు కోట్ల రూపాయలతో నిర్మించిన సమీకృత మార్కెట్ భవనం ప్రస్తుతం మందు బాబులకు అడ్డగా మారిందన్నారు. 19 అంశాలతో కూడిన ఎజెండాలోని అంశాలను పాలకవర్గం ఆమోదం తెలిపింది. ఈ సమావేశంలో కమిషనర్ అన్వేశ్, వైస్ చైర్మన్ బింగి మహేశ్, ఏఈలు నరసింహస్వామి, నర్మద, పట్టణ ప్రణాళిక విభాగం అధికారి అన్సార్, ఆర్ఐ మురళి, కౌన్సిలర్లు సంగ హనుమవ్వ, రెండు మిద్దెల జయ, నిమ్మ శెట్టి విజయ్, మారం కుమార్, నీలం కల్యాణి, శంకర్, కందుల శ్రీలత, సిరిగిరి రామచందర్, యాచమనేని శ్రీనివాస రావు, గడ్డమీది లావణ్య, తిరుమల్ రెడ్డి కవితా రెడ్డి, కొండ పావని, చింతపంటి దివ్య, నరాల శేఖర్, అజయ్, ఉమా రాణి, సునంద, మహేశ్, కో ఆప్షన్ సభ్యులు సువర్ణ, బాబున్ ఉన్నారు.

భక్తజనం.. అసహనం

- గంటల తరబడి క్యూలో బారులు
- కనీస వసతుల్లేక చిన్నారులు, వృద్ధుల ఇబ్బందులు
- ఇష్టారాజ్యంగా బ్రేక్‌దర్శనం టిక్కెట్లు ఇవ్వడంపై ఆగ్రహం
- రూ.కోట్లల్లో ఆదాయం వస్తున్నా.. సౌకర్యాలేవంటూ మండిపాటు
- ఆలయ సిబ్బందితో వాగ్వాదం

సిబ్బందితో వాగ్వాదానికి దిగుతున్న భక్తులు

వేములవాడ టౌన్, నవంబర్ 30: కార్తీకమాసం ముగుస్తుండడంతో వేములవాడ శ్రీ పార్వతీ రాజరాజేశ్వర స్వామివారి ఆలయానికి శనివారం భక్తులు పోటెత్తారు. ఆలయ అధికారులు ఇష్టారాజ్యంగా బ్రేక్‌దర్శనం టిక్కెట్లు ఇవ్వడంతో క్యూలైన్లలో గంటల తరబడి బారులు తీరిన బీపీ, షుగర్ భక్తులు ఒకింత అసహనానికి గురయ్యారు. కొందరిని గేటు తీసి పంపించడం.. మరి కొందరిని క్యూలోనే ఉండాలని చెప్పడంతో వారు ఆలయ సిబ్బందితో వాగ్వాదానికి దిగారు. సికింద్రాబాద్‌కు చెందిన లింగం (75)కు బీపీ ఉండడంతో క్యూలో నిలబడేందుకు ఇబ్బందిపడ్డాడు. గేట్ తెరిస్తే దర్శనం చేసుకోకుండా ఇంటికెళ్తామని లింగం, అతడి దంపతులు అధికారులను వేడుకున్నారు. తన కొడుకుకు చేతిఎముక విరిగిందని పట్టీతో ఉన్నాడని.. ఇంకా క్యూలైన్లలో ఉండి దర్శనం చేసుకోవడం మా వల్ల కాదు.. గేటు తీయండి.. బయటికి వెళ్తాం అంటూ ఆలయ అధికారులను బాలుడి తల్లి కోరింది. అలాగే దాహంతో ఓ బాలిక క్యూలైన్ నుంచి బయటకు రాగా.. మళ్లీ క్యూలైన్ల లోకి వెళ్లేందుకు ఇబ్బందిపడింది. ఆలయ అధికారులు వసతులు కల్పించకపోవడంతో భక్తులు ఆందోళన చెందుతున్నారు. రాజన్నకు కోట్ల రూపాయల్లో ఆదాయం వస్తున్నా.. క్యూలైన్లలో కనీస వసతులు కల్పించాలని, వృద్ధులను, బీపీ, షుగర్ ఉన్నవారు, దివ్యాంగులకు కనీస సౌకర్యాలు కల్పించి స్వామి వారి దర్శనం చేయించాలని భక్తులు కోరుతున్నారు.

బయటకు పంపించడని సిబ్బందిని వేడుకుంటున్న భక్తుడు

లోపలికి ఎలా వెళ్లాలని బిత్తర చూపులు చూస్తున్న చిన్నారి

క్యూలైన్లో చేతి పట్టీతో క్యూలైన్లో నిలబడ్డ బాలుడు

శాతవాహన యూనివర్సిటీ వీసీకి సాదాన్ని ఇస్తున్న ఆలయ పర్యవేక్షకులు

రాజన్నను దర్శించుకున్న ప్రముఖులు

వేములవాడ టౌన్, నవంబర్ 30 : వేములవాడ రాజన్నను శనివారం ముగ్గురు ప్రముఖులు దర్శించుకున్నారు. శాతావాహన యూనివర్సిటీ వైస్ చాన్స్‌లర్ ప్రొఫెసర్ ఉమేశ్‌కుమార్, స్టేట్ ఫైనాన్స్ కమిషన్ సభ్యుడు సంకేపల్లి సుధీర్‌రెడ్డి, రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలు శ్రీమతి చిట్యాల శ్వేత ఐలమ్మ రాజన్నను దర్శించుకున్నారు. అర్చకులు వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నాగిరెడ్డి మండపంలో అర్చకులు, ఆలయ పర్యవేక్షకుడు తిరుపతిరావు వారికి స్వామివారి ప్రసాదాన్ని అందజేశారు.

అప్పుల బాధతతో రైతు ఆత్మహత్య

ఇల్లంతకుంట, నవంబర్ 30 : మండలంలోని జవారుపేటకు చెందిన కోమటి నాగరాజు (49) రైతు అప్పుల బాధతో శనివారం ఆత్మహత్య చేసుకున్నాడు. ఎస్ఐ కదిరె శ్రీకాంత్ గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం.. మృతుడికి భార్య, కుమారుడు, ముగ్గురు కూతుళ్లు ఉన్నారు. మూడేళ్ల క్రితం కుమారుడి వివాహం చేయగా, అయిన అప్పులు, పంటలు సరిగా పండక రాబడి తగ్గడంతో అప్పులు ఎలా తీర్చాలో తెలియక పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకోగా, గమని కుటుంబీకులు సిరిసిల్ల ఏరియా దవాఖానకు తరలించగాచ చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతుడి భార్య లక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఘటనా స్థలాన్ని పరిశీలించి, కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ తెలిపారు.

గుర్తు తెలియని వాహనం ఢీ కొని యువకుడి మృతి

సిరిసిల్ల రూరల్, నవంబర్ 30 : తంగళ్లపల్లి మండలంలోని పద్మానగర్ గ్రామానికి చెందిన నాగిశెట్టి ప్రసాద్ (36) శనివారం ఉదయం సైకిల్‌పై వెళ్తుండగా, వెనుక నుంచి గుర్తు తెలియ కారు వేగంగా వచ్చి ఢీకొట్టి వెళ్లిపోయింది. ఈ ఘటనలో ప్రసాద్‌కు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు దవాఖానకు తరలించగా, చికిత్స పొందుతూ మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. మృతుడి భార్య మీనాక్షి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

పాఠశాలలో దొంగల బీభత్సం

తెలంగాణ చౌక్, నవంబర్ 30 : సిరిసిల్ల పట్టణంలోని గోపాల్‌నగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో దొంగలు బీభత్సం సృష్టించారు. ఈ మేరకు పాఠశాల విద్యార్థుల మధ్యాహ్నం భోజనం చేసే ప్లేట్లు ఎత్తుకెళ్లినట్లు హెచ్ఎం భాగ్య పేర్కొన్నారు. శుక్రవారం అర్ధరాత్రి వరకు మద్యం తాగి అనంతరం దొంగతానికి పాల్పనినట్ల అనుమానం వ్యక్తం చేస్తున్నారు. వాటితో పాటు ఫర్నిచర్, ఫ్యాన్స్, టాయిలెట్స్‌లోని వివిధ పరికరాలను విరగగొట్టినట్లు తెలిపారు.

తాళం వేసిన ఇండ్లలో దొంగతనం

గంభీరావుపేట, నవంబర్ 30 : మండలకేంద్రంలోని తాళం వేసిన రెండు ఇండ్లలో శుక్రవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు దొంగతనానికి పాల్పడ్డారు. నేవూరి మైసిరెడ్డి, జంగిటి దేవరాజు ఇండ్ల తాళాలు పగుల గొట్టి మొత్తం 5 గ్రాముల బంగారంతో పాటు 38 తులాల వెండి, రూ.10 వేల నగదును ఎత్తుకెళ్లారని వారు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. తాళం వేసిన ఇండ్లు టార్గెట్ చేస్తూ మండల కేంద్రంలోని గత ఆరు నెలలుగా వరుస దొంగతనాలకు పాల్పడుతున్న వారిని గుర్తించడం పోలీసులకు సవాలుగా మారింది. సీసీ కెమెరాలు, క్లూస్ టీం, డాగ్ స్క్వాడ్ ద్వారా పలు ఆధారాలు సేకరిస్తున్నామని ఎస్ఐ శ్రీకాంత్ తెలిపారు.

వ్యక్తి రిమాండ్

తెలంగాణ చౌక్, నవంబర్ 30 : ప్రభుత్వ అసైన్డ్ భూములను రెవెన్యూ అధికారులతో కలిసి అక్రమ రిజిస్ట్రేషన్ చేసుకున్న వ్యక్తిని అరెస్టు చేసి, రిమాండ్‌కు తరలించినట్లు టౌన్ సీఐ కృష్ణ శనివారం తెలిపారు. ఈ మేరకు సిరిసిల్ల పట్టణానికి చెందిన రామ్మోన్ సిరిసిల్ల పట్టణంలోని సర్దాపూర్ శివారులో గల భూములను తన పేరున అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసుకొని, తప్పుడు మ్యూటేషన్, నాల కన్వర్షన్ చేసుకన్న నేపథ్యంలో తహసీల్దార్ గుగ్గిల్లా వేణు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, కోర్టులో హాజరుపరుచగా, 15 రోజులు రిమాండ్‌కు తరలించినట్లు పేర్కొన్నారు. అప్పటి వేములవాడ ఎస్ఆర్వోలు, తహసీల్దార్, సిరిసిల్ల వీఆర్‌వోలు కలిసి అక్రమం రిజిస్ట్రేషన్‌కు సహకరించినవారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

వరి కొయ్యలు కాల్చొద్దు

ముస్తాబాద్, నవంబర్ 30 : రైతులు పొలాల్లో వరి కొయ్యలు కాల్చొద్దని టీడీఎఫ్ ఇండియా అధ్యక్షుడు మట్ట రాజేశ్వర్ రెడ్డి సూచించారు. మండలంలోని బంధనకల్ రైతు వేదికలో టీడీఎఫ్ జై కిసాన్ ఆధ్వర్యంలో వరి కొయ్యలు కాల్చడం వల్ల జరిగే అణర్థాలపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పోత్కల్ మార్కెట్ కమిటీ చెర్ పర్సన్, తలారీ రాణి, వైస్ చైర్మన్ రామిరెడ్డి, మాజీ సర్పంచ్ కిషరావు, నాయకులు ఎల్లా బాల్ రెడ్డి, రాజు, తదితరులు పాల్గొన్నారు.

వంతెన నిర్మాణానికి భూమిపూజ

వీర్నపల్లి, నవంబర్ 30: మండలంలోని మద్దిమల్లతండాలో రూ. 1.14 కోట్లతో నిర్మించనున్న వంతె న నిర్మాణానికి, వీర్నపల్లి మండలకేంద్రంలోని కేజీబీవీలో రూ. 3.25 లక్షలతో నిర్మించనున్న అదనపు తరగతి గది నిర్మాణానికి ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే అది శ్రీనివాస్ శనివారం భూమిపూజ చేశారు. ఆనంతరం పాఠశాలలో నెలకొన్న స మస్యలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కేకే మహేందర్‌రెడ్డి, సెస్ చైర్మన్ చిక్కాల రామారావు, డైరెక్టర్ మాడ్గుల మల్లేశం, ఏఎంసీ వైస్ చైర్మన్ లక్ష్మణ్, డీఈవో రమేశ్, జీసీడీవో పద్మజ, ఇన్‌చార్జి తహసీల్దార్ మారుతిరెడ్డి, ఇన్‌చార్జి ఎంపీడీవో వజిద్, బ్లాక్ కాంగ్రెస్ మండలాధ్యక్షుడు నర్సయ్య ఉన్నారు.

నాణ్యమైన భోజనం అందించాలి

ముస్తాబాద్, నవంబర్ 30 : విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని ఎంఈవో రాజిరెడ్డి సూచించారు. ఇటీవల గురుకులాలు, హాస్టళ్లల్లో విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనం వికటించి, విద్యార్థులు దవాఖానల పాలవుతున్న వరుస సంఘటనలతో ప్రభుత్వం స్పందించి, ప్రత్యేక అధికారులను నియమించి నిత్యం వాటిని పరిశీలించాలనే ఆదేశాలపై శనివారం మండల విద్యా అధికారి రాజిరెడ్డి పోతుగల్ ఎస్సీ బాలుర హాస్టల్‌ను తనిఖీ చేశారు. విద్యార్థులతో మాట్లాడుతూ భోజనం ఎలా ఉంటుందని అడిగి తెలుసుకున్నారు.

భోజనం పరిశీలిస్తున్న ఎంఈవో

ఫుడ్ పాయిజన్ బాధ్యులపై చర్యలు తీసుకోవాలి

గంభీరావుపేట, నవంబర్ 30 : గురుకుల విద్యాలయాల్లో ఫుడ్ పాయిజన్‌కు బాధ్యులైన వారిపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యాదర్శి కల్యాణ్‌కుమార్ డిమాండ్ చేశారు. ప్రభుత్వ విద్యాలయాల్లో జరుగుతున్న ఫుడ్ ఫాయిజన్‌కు నిరసనగా శనివారం మండలంలో ప్రభుత్వ పాఠశాలల బంద్‌ను విజయవంతం చేశామని కల్యాణ్‌కుమార్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఒక్క ఏడాదిలో గురుకుల విద్యాలయాల్లో 33 సార్లు ఫుడ్ పాయిజన్ జరిగి 938 మంది విద్యార్థులు దవాఖానలో చేరడంతో పాటు కొంత మంది విద్యార్థులు ఆయా కారణాలతో చనిపోయారన్నారు. రానున్న రోజుల్లో సమస్యలను పరిష్కరించకపోతే విద్యార్థుల పక్షాన ఆందోళనలు ఉధృతం చేస్తామని వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఎస్ఎఫ్ఐ నాయకులు అరుణ్, కిరణ్, విద్యార్థులు పాల్గొన్నారు.

కలెక్టరేట్, నవంబర్ 30 : విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మంద అనిల్, మల్లారపు ప్రశాంత్ డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా రాష్ట్ర వ్యాప్త ప్రభుత్వ బంద్‌లో భాగంగా రాజన్నసిరిసిల్ల జిల్లా కేంద్రంలో అక్రమ అరెస్టుల అడ్డంకుల మధ్య బంద్ విజయవంతమైందని తెలిపారు. ఫుడ్ పాయిజన్ రాష్ట్ర వ్యాప్త ఘటనలను నిరసిస్తూ ఎస్ఎఫ్ఐ, ఇతర వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాల బంద్‌లో భాగంగా రాజన్న సిరిసిల్ల జిల్లాలో బందు నిర్వహిస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులను అక్రమ అరెస్టు చేసి, పాఠశాలలు బంద్ నిర్వహించకుండా అడ్డంకులు పెట్టడం కాంగ్రెస్ ప్రభుత్వానికి సిగ్గుచేటన్నారు. ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులతో పాటు డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు గాంతుల మహేశ్‌ను అరెస్టులు చేశారన్నారు. విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని లేకుంటే ఎన్ని అడ్డంకులు, అరెస్టులు చేసినా ప్రభుత్వానికి బుద్ధి చెప్తామని హెచ్చరించారు. ఎస్ఎఫ్ఐ నాయకులు ఆదిత్య, జస్వంత్, రాకేశ్ పాల్గొన్నారు.

బంద్ విజయవంతం

వేములవాడ, నవంబర్ 30 : ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో చేపట్టిన ప్రభుత్వ విద్యాసంస్థల బంద్ శనివారం విజయవంతమైందని ఎస్ఎఫ్ఐ వేములవాడ డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు సామల్ల సాయి భరత్, కడారి శివ తెలిపారు. నాయకులు ఆకాశ్ , శ్రావణ్ అక్షయ్, మనీష్ రాజు పాల్గొన్నారు.

ముస్తాబాద్, నవంబర్ 30 : గురుకులాల్లో ఫుడ్ పాయిజన్ సంఘటనలను ఖండిస్తూ భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు విద్యా సంస్థల బంద్ విజయవంతమైందని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు కుర్ర రాకేశ్ ఒక ప్రకటనలో తెలిపాడు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు కుర్ర రాకేశ్, మండల నాయకులున్నారు.

కలెక్టరేట్ : మాట్లాడుతున్న నాయకులు అనిల్, ప్రశాంత్

అంకితభావంతో విధులు నిర్వర్తించాలి

ఎస్పీ అఖిల్ మహాజన్

తెలంగాణ చౌక్, నవంబర్ 30 : పోలీస్‌శాఖలో అంకితబావంతో, క్రమశిక్షణతో విధులు నిర్వర్తించాలని ఎస్పీ అఖిల్ మహాజన్ సూచించారు. ఈ మేరకు శనివారం తొమ్మిది నెలల పాటు నిర్వహించిన శిక్షణను విజయవంతంగా పూర్తి చేసుకున్న 125 మంది కానిస్టేబుళ్లకు ఎస్పీ కార్యాలయంలో ప్రత్యేకంగా అభినందనలు తెలిపి, దిశానిర్దేశం చేసి, మాట్లాడారు. పోలీస్ శాఖ అనుసరిస్తున్న సాంకేతిక పరిజ్ఞానం అందిపుచ్చుకోవాలన్నారు. శారీరకంగా మానసికంగా ధృడంగా ఉన్నప్పుడే ఎలాంటి సవాళ్లనైన ఎదుర్కొని నిలబడవచ్చన్నారు. నూతన చట్టాలపై నిరంతరం పఠనం చేస్తూ అన్ని చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఆర్మ్డ్, రిజర్వ్ సిబ్బంది నాకాబంది, పికెట్స్, వీఐపీ బందోబస్తు డ్యూటీస్, వివిధ బందోబస్తు డ్యూటీల్లో ప్రిసనర్, క్యాష్ ఎస్కార్ట్స్‌లా అండ్ అర్డర్ విధులు బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ చంద్రయ్య, ఆర్ఐ రమేశ్, మధుకర్, ఆర్ఎస్ఐ శ్రవణ్‌యాదవ్, సిబ్బంది ఉన్నారు.

శేషజీవితాన్ని కుటుంబ సభ్యులతో ఆనందంగా గడపాలి..

సుదీర్ఘకాలంగా పోలీస్‌శాఖలో సేవలందించి మిగిలిన శేషజీవితాన్ని కుటుంబ సభ్యులతో కలిసి ఆనందంగా గడపాలని ఎస్పీ అఖిల్ మహాజన్ సూచించారు. ఈ మేరకు ఉద్యోగ విరమణ పొందిన ఏఎస్ఐ ఎండీ ఇస్మాయిల్‌ను ఎస్పీ కార్యాలయంలో శనివారం ప్రత్యేకంగా శాలువాతో సన్మానించి, జ్ఞాపికను అందజేశారు. అదనపు ఎస్పీ చంద్రయ్య, సీఐ మధుకర్, సిబ్బంది ఉన్నారు.

నేటి నుంచి ప్రజాపాలన ప్రజావిజయోత్సవాలు

కలెక్టరేట్, నవంబర్ 30: డిసెంబర్ 1 నుంచి డిసెంబర్ 9 వరకు ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా పండుగ వాతావరణంలో ఘనంగా ప్రజాపాలన ప్రజా విజయోత్సవాలను నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ సందీప్ కుమార్ ఝా శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. డిసెంబర్ 1న విద్యా శాఖ ఆధ్వర్యంలో యంగ్ ఇండియా రెసిడెన్షియల్ పాఠశాలల రెండో దశ నిర్మాణాల శంకుస్థాపన కార్యక్రమాలు నిర్వహిస్తామని, పాఠశాల విద్యార్థులకు స్వీట్ల పంపిణీ, వ్యాసరచన పోటీలు నిర్వహిస్తామని, సీఎం కప్ పేరిట క్రీడ పోటీలు నిర్వహణ ఉంటుందన్నారు. డిసెంబర్ 2న 16 నర్సింగ్ కాలేజీలు, 28 పారా మెడికల్ కళాశాలలను, 213 నూతన అంబులెన్స్, 33 ట్రాన్స్ జెండర్‌ల క్లినిక్‌లు ప్రారంభిస్తారని తెలిపారు. తదితర వారిటిని ఆయా తేదీల్లో ప్రారంభిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమాల్లో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

లోతు వాగుపై చెక్ డ్యాంలు నిర్మాణం చేసుకుందాం

గంభీరావుపేట, నవంబర్ 30 : గోరంటాల పరివాహక ప్రాంతంలో భూ గర్భ జలాల పెంపు లక్ష్యంగా లోతు వాగుపై చెక్ డ్యాంల నిర్మాణానికి నిధులు మంజూరు చేసుకుందామని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. మండలంలోని దమ్మన్న పేటలో రూ. 20 లక్షలతో నిర్మాణం చేసిన పల్లె దవాఖానను శనివారం ప్రారంభించారు. అనంతరం గోరంటాల లోతు వాగుపై రూ. 60 లక్షలతో మంజూరైన వంతెన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ, జిల్లా ఇన్‌చార్జి కేకే మహేందర్‌రెడ్డి, రాష్ట్ర నాయకుడు కొండూరి గాంధీ, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ కొమిరిశెట్టి విజయ, పతి, రామచంద్రారెడ్డి, శంకర్ ఉన్నారు.

రేపాక స్పోర్ట్స్ క్లబ్‌కు హైమాక్స్ లైట్స్ అందజేత

ఇల్లంతకుంట, నవంబర్ 30 : మండలంలోని రేపాక గ్రామ స్పోర్ట్స్ క్లబ్‌కు నాలుగు హైమాస్ట్ లైట్లకు రూ .10 వేలు నగదును మాజీ ఎంపీటీసీ కథ సుమలత శనివారం క్రీడాకారులకు అందజేశారు. గ్రామ క్రీడాకారులకు అనునిత్యం అండగా ఉంటున్న ఎంపీటీసీని గ్రామస్తులు అభినందించారు. కథ మల్లేశం, బాబు, దయా సాగర్, రవి, వెంకట్ రెడ్డి, మహేశ్, సాయి, హరీశ్ ఉన్నారు.

జాతీయ బీసీ సంక్షేమ సంఘం కార్యవర్గ నియామకం

వేములవాడ, నవంబర్ 30: వేములవాడలో శనివారం జాతీయ బీసీ సంక్షేమ సంఘం క కమిటీలను జిల్లా అధ్యక్షుడు మ్యాకల పరుశరాం ఆధ్వర్యంలో శనివారం నియమించారు. అందులో జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్‌గా సంబు ఎలేందర్, వేములవాడ నియోజకవర్గ ఇన్‌చార్జిగా దురిశెట్టి అరుణ్ తేజచారి, వేములవాడ రూరల్ మండల అధ్యక్షుడిగా దానే తిరుపతి, వేములవాడ అర్బన్ మండల ప్రధాన కార్యదర్శిగా చిగుర్ల పరశురాం, సోషల్ మీడియా కోఆర్డినేటర్‌గా గడ్డం నరేశ్, చందుర్తి మండల అధ్యక్షులుగా అమరబండ ప్రసాద్ లను నియమించి నియామక పత్రాలు అందజేశారు. జిల్లా అధ్యక్షుడు మ్యాకల పరుశరాం, జిల్లా ప్రధాన కార్యదర్శి బైరగోని గోపి గౌడ్, జిల్లా అధికార ప్రతినిధి కోరుట్ల రమేశ్, జిల్లా కార్యదర్శి ఎడ్ల నరేందర్, చిలువేరు మల్లేశం ఉన్నారు.

స్టీల్ మెటల్ పాడెల ఏర్పాటు

సిరిసిల్ల టౌన్, నవంబర్ 30 : సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని వైకుంఠధామంలో అంత్యక్రియల నిర్వహణకు అవసరమైన స్టీల్ మెటల్ పాడెలను కొనుగోలు చేసేందుకు రూ. లక్ష నిధులు కేటాయించినట్లు మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళ తెలిపారు. ఈ మేరకు శుక్రవారం మున్సిపల్ కార్యాలయంలో జరిగిన కౌన్సిల్ సమావేశం అనంతరం పాలకవర్గం ఆమోదం తెలిపిన అజెండా వివరాలను ఆమె మీడియా సమావేశంలో విలేకరులకు వెల్లడించారు. మున్సిపల్ పరిధిలోని వైకుంఠదామాల్లో రూ.101కి దహన సంస్కారాలు నిర్వహిస్తున్నామని, అదేవిధంగా పాడె కట్టెల ఏర్పాటుకు దాదాపు రూ.2 వేల వరకు ఖర్చు అవుతున్నందున మున్సిపల్ ఆధ్వర్యంలో స్టీల్ మెటల్ పాడెలు ఉచితంగా అందించాలని తీర్మానం చేసినట్లు తెలిపారు. తాగునీరు, పారిశుధ్యం నిర్వహణకు రూ.5 లక్షలు కేటాయించామన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ డీ లావణ్య, కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు పాల్గొన్నారు.

రైస్‌మిల్లును సందర్శించిన విద్యార్థులు

రుద్రంగి, నవంబర్ 30: మండల కేంద్రంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్ విద్యార్థులు క్షేత్ర స్థాయి పర్యటనలో భాగంగా శనివారం మండల కేంద్రంలోని రైస్‌మిల్లును సందర్శించారు. క్షేత్ర స్థాయి పర్యటనలో భాగంగా కృష్ణవేణి టాలెంట్ స్కూల్ 7వ, 9వ తరగతుల విద్యార్థులు రైస్‌మిల్లును సందర్శించిగా రైస్‌మిల్లు యాజమాన్యం రైస్ మిల్లుల్లో రైతులు పండించిన వడ్లను సేకరించి వాటిని వివిధ దశలో బియ్యంగా మార్చే ప్రక్రియలను వివరించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ హరినాథ్ రాజు మాట్లాడుతూ క్షేత్ర స్థాయి పర్యటనలతో విద్యార్థులకు విషయ పరిజ్ఞానం సులువుగా పెంపొందడానికి దోహదపడుతుందన్నారు. కరస్పాండెంట్ ఎలిగేటి నరేశ్, డైరెక్టర్లు తీపిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఎర్రం గంగనర్సయ్య, సురేశ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎస్సెస్ఏ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలి

ఎల్లారెడ్డిపేట, నవంబర్ 30 : కాంగ్రెస్ మానిఫెస్టోలో చెప్పినట్లు సర్వశిక్షా అభియాన్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని మండల కేంద్రంలోని ఎంఆర్‌సీ ఎదుట ఎస్ఎస్ఏ సిబ్బంది ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం భోజన విరామ సమయంలో నల్ల రిబ్బన్లను ధరించి నిరసన చేపట్టారు. ఎస్సెస్ఏ ఉద్యోగుల జిల్లా జేఏసీ కార్యదర్శి బీ ఉపేందర్‌గౌడ్, మండలాధ్యక్షుడు చంద్ర య్య, ప్రధాన కార్యదర్శి లావణ్య, శ్రీనివాస్, సబిత, రమేశ్ ఉన్నారు.

పాఠశాలకు మైక్‌సెట్ అందజేత

ఇల్లంతకుంట, నవంబర్ 30 : మండలంలోని కందికట్కూర్ గ్రామంలోని ఎస్సీ కాలనిలో ఉన్న ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు ఆహూజా మైక్ సెట్‌ను గ్రామ తాజా మాజీ సర్పంచ్ ముత్యం అమర్ గౌడ్ శనివారం అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అథితిగా పాల్గొన్న మాజీ ఎంపీపీ ఊట్కూరి వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ ప్రజా సేవ చేయడానికి పదవులు అక్కరలేదని ఈ నాయకుడు నిరూపించాడన్నారు. ప్రాథమిక పాఠశాలకు రూ .20 వేల విలువ గల మైక్ సెట్‌ను అందించిన మాజీ సర్పంచ్‌ను శాలువా కప్పి సన్మానించామన్నారు. మాజీ ఎంపీటీసీలు దొమ్మాటి కిశోర్, యాస తిరుపతి, నాయకులు ఉన్నారు.

రైతు పండుగలో ప్రభుత్వవిప్..

వేములవాడ రూరల్, నవంబర్ 30 : మండలంలోని హన్మాజీపేట రైతువేదికలో శనివారం నిర్వహించిన రైతు పండుగలో ప్రభుత్వవిప్ ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు పక్షపతిగా పనిచేస్తుందన్నారు. అనంతరం రైతువేదికలో సీఎం రేవంత్‌రెడ్డి ప్రసంగాన్ని విన్నారు. తహసీల్దార్లు, ఎంపీడీవోలు, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

సివిల్ రైట్స్ డే

బోయినపల్లి, నవంబర్ 30: మండలంలోని గుండన్నపల్లి గ్రామంలో శనివారం రెవెన్యూ అధికారులు సివిల్ రైట్స్ డే నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామపంచాయితీ కార్యాలయంలో అన్ని వర్గాల ప్రజలతో సమష్టి సమావేశం నిర్వహించారు. జిల్లా ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కమిటీ సభ్యులు కొట్టెపల్లి సుధాకర్, తహసీల్దార్ నారాయణరెడ్డి, ఎంఈవో శ్రావణ్‌కుమార్ పాల్గొన్నారు.

మౌలిక వసతుల కల్పనే లక్ష్యం

- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్
- రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన
- హాజరైన కలెక్టర్

సిరిసిల్ల, రూరల్ 30 : మౌలిక వసతుల కల్పనే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం భారీగా నిధులు మంజూ